**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : నవంబర్ 16, 2016.

# గ్రామీణులపై ఇంటిపన్ను భారం పెంచొద్దు.

గ్రామీణ ప్రజలపై ఇంటిపన్ను 3-4 రెట్లు పెంచి వసూలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వడాన్ని ఆపాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తప్పు పట్టింది.

ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకుండా పంచాయతీల ద్వారా ప్రజలపై భారాలు వేయడం అభ్యంతరకరం. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, మంచినీటి సౌకర్యాలు, విద్యుత్ వంటి మౌళిక అభివృద్ధికి నోచుకోవడంలేదు. మరోవైపు పంచాయతీలు తమ ఆదాయాలు తామే సమకూర్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం సరిగాదు. వాస్తవానికి పంచాయతీ పరిధిలో ఎంత పన్ను ఉండాలి అనేది ప్రజలెన్నుకొన్న ఆ పంచాయతీ నిర్ణయిస్తుంది. కానీ 73వ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పంచాయతీ అధికారాలను హెచ్చరించడం సరిగాదు. రాష్ట్ర పంచాయతీరాజ్ కమీషనర్ అక్టోబర్ 26న డి.వో. లెటర్ ద్వారా పంచాయతీల్లో ఇంటి పన్ను పెంచాలని ఆదేశాలు జారీ చేయడం దీన్నే ధృవ పరుస్తోంది.

దీంతో పంచాయతీలు ఆదాయాలు పెంచుకోవడానికి ప్రజలపై పెద్దఎత్తున పన్నులు భారాలు వేయడానికి సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే కృష్ణా జిల్లా కలెక్టర్ జిల్లాలోని 970 గ్రామ పంచాయితీల్లో ఆస్థిపన్నుల రివిజన్‌కు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నోటిఫికేషన్ ఫలితంగా గ్రామాల్లో ఇంటిపన్ను దాదాపు 3 నుండి 4 రెట్లు పెరుగుతున్నది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న గ్రామీణ ప్రజానీకాన్ని ఇది మరింత దెబ్బతీస్తుంది. గతంలో వున్న రెంటల్ పద్ధతికి భిన్నంగా మూలధనం ఆధారంగా ఇంటిపన్ను విధించడమేగాకుండా మూలధనంపై నూటికి 25 పైసలు పన్ను విధించాలని వాణిజ్యం నిర్వహించే వాటిపై నూటికి 50 పైసలు విధించాలని నిర్ణయించారు. ప్రస్తుతం 150 రూపాయల లోపు పన్ను కడుతున్నవారు ఈ పద్ధతివలన 800 రూపాయలు పన్ను భారాన్ని మోయాల్సి వస్తుంది. అందువల్ల ప్రభుత్వం ప్రజలపై అదనపు పన్నుభారాలు వేసే ఆలోచనను విరమించుకోవాలని కోరుతున్నాం.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి